06ATP27_06ATP27.qxd 07-09-2023 PM 10:57 Page 1



## యువగళం ప్రజాగళంగా మారడంతో ఓర్వలేక దాడులు

- యువగళం వాలెంటీర్లు అరెస్టు బాధాకరం
- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ


మాట్లాడుతున్న సవితమ్మ

పెనుకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : యువగళం పాదయాత్ర ప్రజాగలం మారడంతో ఓర్వలేక వైసీపీ మూకలు దాడులకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ మండి పడ్డారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నారాలోకేష్ యువగళం పాదయాత్రలో ప్రతి అడుగు రక్షణగా ఉండే వాలెంటీర్లను వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేయడం బాధాకరమన్నారు. ఎలాంటి తప్పు చేయని వాలెంటీర్లను అరెస్టు వైసిపి ప్రభుత్వం అరాచకత్వానికి నిదర్శనం అన్నారు. గతంలో వైఎస్ఆర్సిపి, జగన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో చంద్రాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని ఆరోజుల్లో ఈ దాడులు లేవే..? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులను పూర్తిగా హరిస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పతనం దగ్గరలోనే ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ పాదయాత్ర మరింత ప్రజాబలం, ఆశీర్వాదంతో విజయవంతమై వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశ: పార్టీ మెజార్టీ స్థానాలు గెలిచి నాయకుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతారని ఆమె జోష్యం చెప్పారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతగా పని చేయండి

-ఆశా వర్కర్లకు నియామక పత్రాల అందించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


ఆశా వర్కర్లకు నియామకపత్రాలు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : ప్రజలకు అందుబాటులోఉంటూ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వ రరెడ్డి సూచించారు. గురువారం జిల్లా కేంద్రం అనంతపురంలోని తన నివాసంలో ఆయన విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామానికి కొత్తగా ఎంపికైన ఇద్దరు ఆశా కార్యకర్తలకు ఆయన నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పాల్తూరు వైసీపీ నాయకులు రాజశేఖర్, షణ్ముకగౌడ్, శివ, వెంటకేష్, సుంకన్న, గంగన్న, సుంకన్నల ఆధ్వర్యంలో కొత్త ఆశా కార్యకర్తలు భీమక్క, సునితమ్మ, ఇందిరానగర్ ఎంపీపీ పాఠశాలలో స్వీపర్‌గా నియమితులైన లక్ష్మి తదితరులు మాజీ ఎమ్మెల్యేకు శాలువాకప్పి పూలమాలలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## సిఐటియు జిల్లా వర్క్‌షాపును జయప్రదం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

పెనుకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : సిఐటియు జిల్లా వర్క్‌షాప్‌ను జయ ప్రదం చేయండి అని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. గురువారం సిఐటి యు కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ఈ నెల 9, 10 తేదీల్లో పెనుకొండలో వర్క్‌షాపు నిర్వహిస్తున్నా మన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ఉన్న కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకత్వంతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లాలో కార్మికులు సమస్యలపై ఆందోళనలు నిర్వహించడానికి ఈ వర్క్‌షాపులో చర్చ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు జిల్లా నలుమూల ఒక పెద్ద ఎత్తున కార్మికులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, బావమ్మ, తిప్పన్న, మహబూబ్ బాషా, రాజురావు, వజ్ర నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుని వేషధారణలో విద్యార్థులు


చిన్నికృష్ణుని వేషాన్ని వేసిన చిన్నారులు

అగళి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : అగళి కెజిఎ గుప్తా పాఠశాలలో చిన్నారు లు చిన్ని కృష్ణుని వేషం వేసి అలరించా రు. వేషధారణలో కృష్ణుని మాదిరిగానే ఉపాధ్యాయులు వారిని వేషధారణతో ఆకట్టుకునే విధంగా వారికి వేషం వేయించారు. శ్రీకృష్ణ పరమాత్ముని పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి వేషం వేసి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ. చిన్ని కృష్ణునికి పాలు, పెరుగు, వెన్నె అన్న ఎక్కువ ఇష్టం. ఆ విధంగానే వేషం వేసిన చిన్నారులు పిల్లన గ్రోవి పట్టుకుని ఉట్టి, వెన్నముద్ద ఇలాంటి వాటితో చిన్ని కృష్ణుడు ఎలా అయితే చిలిపి చేష్టలు చేస్తాడో అదే విధంగా చేస్తూ ఆకట్టుకున్నారు. కృష్ణుని వేషం చూస్తుంటే ఆ చిన్ని కృష్ణుడు భూమిపై దిగినట్లు నృత్యాలు కూడా చేశారు. ఉపాధ్యాయులు శ్రమపడి విద్యార్థులకు ఈ విధంగా వేషాలు వేసి అలంకరించారు. బుడిబుడి అడుగులు వేసే సమయంలోనే ఎందుకు కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటారు, దాని ప్రాధాన్యత ఏమిటి, కృష్ణుడు పుట్టిన రోజునే కృష్ణాష్టమిగా, కృష్ణుడు జన్మదినంగా ప్రపంచ మంతా వేడుకలు జరుపుకుంటారు. కృష్ణాష్టమి కృష్ణుని జన్మదినం గురించి విద్యార్థులకు తెలిసే విధంగా వేషాలు వేయించడంతో అది వారి మదిలో గుర్తుండి పోతుంది. ప్రధానోపాధ్యాయులు భద్రప్ప, ఉపాధ్యాయుని బృందం ఈ వేషధారణలు వేయడానికి అమితంగా కృషి చేశారు. వేషం వేసిన విద్యార్థులతోపాటు వేషం వేయించిన ఉపాధ్యాయునీలను పాఠశాల కమిటీ వారిని అభినందించారు. కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ ట్రస్టీ కల్లప్ప, శివప్ప, కరస్పాండెంట్ హనుమంతరాయప్పలు అభినందించారు.

## సహకార వ్యవస్థలో ఎన్నో మార్పులు తెచ్చిన సీయం జగన్..!

-ఏడీసీసీ బ్యాంక్ ఛైర్ పర్సన్ లిఖిత, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి,


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : రాష్ట్రానికి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సహకార వ్యవస్థలు బలోపేతానికి ఆయన ఎన్నో మార్పులు తీసుకొచ్చారని ఏడీసీసీ బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని ఏడీసీసీ బ్యాంకు సమావేశ భవనంలో గురువారం ఉరవకొండ నియోజకవర్గంలోని ప్రాధమిక వ్యవసాయ పరపతి


హాజరైన ఉరవకొండ నియోజకవర్గంలోని సహకార సంఘాల బాధ్యులు

సంఘాలు (పీఏసీఎస్) ఛైర్మెన్లు, సీఈఓలతో సమీక్షా సమావేశం జరుగగా వారితోపాటు ఏడీసీసీ బ్యాంకు జిల్లా సీఈఓ రామప్రసాద్, డీజీఎం సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని విడపనకల్లు, కూడేరు, పీఏసీఎస్‌లు గతంలో కొందరు పాలకుల నిర్లక్ష్యం కారణంగా నష్టాల్లోకి వెళ్లాయని వాటిని లాభాల్లో తీసుకువచ్చేందుకు పాలకవర్గాలు ప్రత్యేక కృషి చేయాలన్నారు. అన్ని సంఘాలను అభివృద్ధిచేసి లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. రైతులకు విరివిగా పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలతోపాటు ఎరువులను అందుబాటులోవుంచి గోదాములను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. వాణిజ్య బ్యాంకుల తరహాలో బంగారం తాకట్టు పెట్టుకొని రుణాలు అందించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పెట్రోల్ బంకులు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని వాటిని ఏర్పాటు చేసుకొని ఆదాయం పెంచుకోవాలన్నారు. వీటితోపాటు రైతు మిత్ర గ్రూపులు, కౌలు రైతులకు, డ్వాక్రా సంఘాలకు కూడా ఏడీసీసీ బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించారన్నారు. ప్రణాళిక బద్దంగా వెళ్లి సహకార సంఘాలను అభివృద్ధి చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పీఏసీఎస్‌ల ఛైర్మెన్లు వడ్ల శేక్షావలి, బి.తేజోనాథ్, శివలింగప్ప, సుధీర్‌రెడ్డి, శ్రీరాములు, నరేంద్రరెడ్డి, శ్రీనివాసులు, గంగాధర్, గోపాల్‌రెడ్డి, ఆయా సొసైటీ సీఈఓలు పాల్గొన్నారు.

## అవయవ దానాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు..


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి, ఆదర్శ పాఠశాల అలాగే జూనియర్ కళాశాల విద్యార్థులకు, అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు సుబ్బరాజు, ఈశ్వర లింగం ఆధ్వర్యంలో అవయవ దానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బరాజు, ఈశ్వరలింగంలు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శరీర అవయవాలను దానం చేయవచ్చునని, అందులో గుండె దానం, నేత్రదానం, దేవాదానం, చర్మదానం, కేశదానం, రక్తదానం లాంటివి చేయవచ్చునని తెలిపారు. ప్రతి విద్యార్థి అన్ని విషయాలను అవగాహన చేసుకున్నప్పుడే విజయవంతంలో నడుస్తారని తెలిపారు. గుండె దానం చేయడం ద్వారా పలువురికి పునర్జన్మను ఇస్తారని, నేత్రదానం వల్ల ఇరువురికి కంటి వెలుగు వస్తుందని, అవయవ దానములో కిడ్నీ, కాలేయమును కొంత భాగాన్ని మాత్రమే చేయవచ్చునని తెలిపారు. దేహ దానంలో వ్యక్తి మరణించిన తర్వాత తన శరీరాన్ని వైద్యం విద్య అభ్యసించే విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు చేసుకునేందుకు ఉపయోగపడు తాయని తెలిపారు. చర్మ దానములో వీపు, పొట్ట, తొడలు, కాళ్లపై ఉండే చర్మాన్ని మరణానంతరం ఇవ్వవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కంటి వైద్యాధికారి, ధర్మవరం రెడ్ క్రాస్ కోశాధికారి సత్య నిర్ధారన్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని ప్రతిమ ఊరేగింపు


శ్రీకృష్ణుని ప్రతిమ ఊరేగింపు దృశ్యాలు



చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ పక్కన మైదానంలో బుధవారం శ్రీకృష్ణుని ప్రతిమను ఏర్పాటు చేసి ప్రబోధ సేవా సమితి సభ్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భత్తులు భజనలు చేస్తూ భక్తి గీతాలను ఆలపించారు. గురువారం శ్రీ కృష్ణ భగవానుని ప్రతిమను పూల పల్లకిలో ఏర్పాటు చేసి గ్రామంలోకి పుర వీధుల గుండా మేళ తాళాలతో పల్లకిలో మస్తు భక్తులు శ్రీకృష్ణుని నామస్మరణం నినాదాలతో పుర వీధులు మార్మోగ్రాయి. ఈ సందర్భంగా ప్రభోధ సేవా సమితి మహిళ సభ్యులు పల్లకి ముందు కోలాటం చేస్తూ భక్తి గీతాలు ఆలపిస్తూ భజనలు కార్యక్రమాలు చేపట్టారు. ఊరేగింపు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

అమరాపురం,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త: మండలంలో వలస, అమరాపురం, తమ్మడేపల్లి, కేశవరం, గోల్లహట్టి, చిట్నాదుగుగోల్లహట్టి, హాలుకూరు తదితర గ్రామాల్లో శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. యాదవ సంఘం వారిచే శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలలు వేసి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వలస గ్రామ సమీపంలోని తోపు వద్ద శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఎద్దుల బండిలో ఊరేగింపుగా తీసుకెళ్లి గంగా పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా యాదవ యువకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించి విచ్చేసిన భక్తులకు ప్రసాదం పంచారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## భారత్ జోడోయాత్రకు ఏడాది పూర్తీ పాదయాత్రలో ఉరవకొండ కాంగ్రెస్ నాయకులు

-రాహుల్ గాంధీను ప్రధానిని చేసుకోవడమే ముందున్న లక్ష్యమని వ్యాఖ్య


కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా జిల్లా కేంద్రం అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రలో ఉరవకొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలు క్లాక్‌టవర్ కూడళి మీదుగా పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 145 రోజులపాటు 4,081 కిలీమీటర్ల మేర భారత్ జోడో యాత్ర కొనసాగి నూతన చరిత్రను లిఖించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్‌గాంధీను ప్రధానిను చేసుకోవడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు పొడపాటి రామానాయుడు, పీసీసీ రాష్ట్ర డెలిగేట్ వడ్ల ఆంజినేయులు, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి రేగటి చెన్నప్ప, డీసీసీ కార్యదర్శులు సోనియా శీనా, అబ్బాస్, పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కన్వీనర్లు ఇంద్రావతి ఓబులేసు, పందికుంట శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు సుధాకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, నాయకులు జానకమ్మ, రాఘవేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వొద్దు..

- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కోసం పనిచేస్తాం.. అసమ్మతి నేతల వర్గం..


వైసీపీ సీనియర్ నాయకులతో చర్చిస్తున్న పరిశీలకులు అశోక్‌బాబు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో పని చేస్తామని మడకశిర నియోజకవర్గం అసమ్మతి వర్గ నేతలు మడకశిర పరిశీలకులు పోకుల అశోక్ బాబుతో తెలిపారు. పట్టణంలోని వైసీపీ ఓ సీనియర్ నాయకులు ఇంట్లో అసమ్మతి వర్గం నేతలంతా కలిసి ఒక తీర్మానంకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో అధిష్టానం ఎవరికీ టికెట్ ఇస్తే వారి కోసమే పార్టీ శ్రేణులందరు కలిసి కట్టుగా పని చేస్తామని తెలిపారు. వైసీపీ పార్టీలో ఈ సారి కొత్తట్రెండ్ మొదలైంది. పార్టీలో అసంతృప్తుల స్థాయి, అసమ్మతిని దాటే మరింత తీవ్రరూపం దాల్చింది. మా ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వొద్దు.. ఎమ్మెల్యే తిప్పేస్వామికి టికెట్ ఇస్తే ప్రజలు ఓడించడానికి సిద్దంగా ఉన్నారంటూ సొంత పార్టీ నేతలే అధిష్టానానికి, పరిశీలకులు పోగుల అశోక్ బాబుకు తెలియజేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ పార్టీ అభ్యర్థుల జాబితాను త్వరలోనే ప్రకటించనున్న నేపథ్యంలో, ఇంత కాలం అంతర్గతంగా ఉన్న అభిప్రాయ బేదాలు బట్టబయలవుతున్నాయి. మడకశిర నియోజకవర్గంలో సిటింగ్ ఎమ్మెల్యేకు అవినీతికి పాల్పడ్డారని, నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని, స్థానిక ప్రజా ప్రతినిధుల పట్ల, సీనియర్ నాయకుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారంటూ.. అసంతృప్త నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి తీరును వ్యతిరేకిస్తూ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేనే ఈసారి ఓడించాలని చర్చించుకుంటున్నారు. రహస్య సమావేశాల్లో ఓవైపు అసంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరోవైపు ప్రెస్ మీట్లు పెట్టి మరీ ఎమ్మెల్యేల పట్ల తమకున్న వ్యతిరేకతను బయట పెడుతున్నారు. పార్టీ అధిష్టానం ప్రకటనతో పని లేకుండా వచ్చే ఎన్నికల్లో తమ ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వకూడదంటూ వారికి వారే తీర్మానాలు చేసుకుంటున్నారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి తప్ప సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎవరికీ టికెట్ వచ్చిన అందరూ కలిసికట్టుగా పని చేస్తామని కుండబద్దలు కొట్టినట్లు తెలిపారు. తమ మాట కాదని మరొకరికి టికెట్ ఇస్తే.. ఓడించాలని తీర్మాణించుకుంటున్నారు. ఎ న్నికలు సమీపిస్తున్న సమయంలో ఇది మరింత తీవ్రస్థాయికి చేరుకుంది. వైసీపీ పార్టీ కొత్తగా పుట్టుకొచ్చిన పరిస్థితులను చూసి సిట్టింగ్, ఎమ్మెల్యే ఆందోళన చెందుతున్నారు.

## రామిరెడ్డికాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మున్సిపల్ ఇంజనీర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం



గుంతకల్లు టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త పట్టణంలోని ఆలూరురోడ్డులో వున్న రామిరెడ్డికాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసి పార్టీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ ఇంజనీర్ గురప్పయాదవ్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ కాలనీలో దాదాపు 300 మంది నిరుపేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. 2014లో అమృత్ పథకం కింద మంచినీటి పైపులైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే కాలనీ చివరి వరకు ఒకే పైపులైన్ వుండడంతో చివరగా వున్న 70 ఇళ్లకు మంచినీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చినా సమస్య పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో నాయకులు బి.రామాంజినేయులు, జిలాన్, సత్తార్‌వలి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర ఎమ్మెల్యేను సన్మానించిన ఎంపీపీ

అమరాపురం,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త: మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి టీటీడీ బోర్డు సభ్యుడుగా నియమించడంతో ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా మడకశిరకు గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా అమరాపురం ఎంపీపీ కెంకెర ఈరన్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగ సన్మాణం చేశారు. ఈ సందర్భంగా స్థానికి వైకాపా నాయకులు ఉదుగురూ శివ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానించిన ఎంపీపీ

## బత్తలపల్లి బస్ స్టేషన్‌కు టెండర్ ఆహ్వానం


డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త: ధర్మవరం డిపోకు చెందిన బత్తలపల్లి బస్‌స్టేషన్ ప్రస్తుతం కాలీగా ఉందని సదరు బత్తలపల్లి బస్ స్టేషన్ 15 సంవత్సరాలకు టెండర్ ద్వారా బాడుగకు ఇవ్వడం జరుగుతుందని డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ తెలిపారు. అనంతరం డిఫో మేనేజర్ మాట్లాడుతూ ఈ టెండర్ అమోదయోగ్యమైన వ్యాపారమునకు ఎంతో ఉవయోగవడుతుందని తెలిపారు. టెండర్ కోరకు ఈ నెల 26వ తేదిన పూర్తి చేసిన టెండర్ ఫారంను ఈ నెల 27వ తేదిన మధ్యాహ్నం రెండు గంటలలోపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం కడప నందు ఉంచిన టెండరు బాక్స్‌లో వేయవలెనని తెలిపారు. తదుపరి అదేరోజు మధ్యహ్నం మూడు గంటలకు టెండరు బాక్స్ తెరువబడునని తెలిపారు. అసక్తి గల వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టెండరు ఫారాలు వెబ్ సైట్ లింక్ నందు అగుపిస్తాయని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9959225859,కుగాని 7382860947కు గాని7382861410కు గాని ఫోన్ చేసి మరింత సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు.

## ఎస్‌సి విభజన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని వినతి


బిజెపి నాయకునికి వినతిపత్రం అందచేస్తున్న దళిత సంఘం నాయకులు

గుంతకల్లు టౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త ఎన్నో ఏళ్లు గా పెండింగ్‌లో వున్న ఎస్‌సి విభజన బిల్లు ను పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి ఆమోదిం పచేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఎంఎస్‌పి నియోజకవర్గం ఇన్‌చార్జ్ నరసింహులు మాదిగ, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆనంద్ మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణకు బిజెపి అనుకూలంగా వుందని చెబుతూ గత 25 ఏళ్లకు పైగా మాదిగలను మోసం చేస్తూ వస్తోందన్నారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ బిల్లు ఆమోదింపచేస్తామని చెప్పి బిజెపి మాట తప్పిందన్నారు. ఇప్పటికైనా బిజెపి అగ్రనాయకులు స్పందించి 19 నుండి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ఆమోదింపచేయాలని వారు డిమాండ్ చేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో దళిత సంఘం నాయకులు ఆనందరాజు, శ్రీనివాసులు, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సంఘీభావ యాత్రలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు


పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

గుడిబండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ నిర్వహించిన జూడో యాత్ర ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా జూడో యాత్రకు సంఘీభావంగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో సేవా మందిర్ నుంచి హిందూపురం పట్టణం వరకు నిర్వహించిన సంఘీభావ యాత్రలో గుడిబండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, మండల కన్వీనర్ మందలపల్లి నాగరాజు, మాజీ ఎంపిపి కాంతరాజు, ఎస్‌హెచ్ రాయుడు. మాజీ మండల కన్వీనర్ వరదరాజులు, మాజీ ఎంపిటిసి శశిధర్, రాళ్లపల్లి రంగనాథ్, జయరామిరెడ్డి, రామలింగప్ప, దిన్నేహట్టి యువనాయకుడు కరియన్న తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు తాగి 30 మందికి అస్వస్థత

- 14 మంది మహిళలు, 14 మంది పురుషులు, ఇద్దరు చిన్నారులు


పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు



పెనుకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం నాగలూరు పంచాయితీ పరిధిలోని బండ్లపల్లి గ్రామానికి చెందిన 30 మంది కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురైన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై రమేష్‌బాబు అందించిన వివరాల మేరకు బండ్లపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం కూలీ పనులు చేసుకునే కుటుంబాలు కల్లు సేవించారు. ఈ నేపథ్యంలో కల్లు సేవించిన వారందరికీ వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యాయి అన్నారు. అస్వస్థతకు గురైన వారందరినీ పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల్లో కల్తీ కల్లు సేవించినట్లు నిర్ధారించారు. పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హిందూపురం, అనంతపురంకు తరలించారు. కల్లు దుకాణ నిర్వాహకులు లైసెన్స్ ఉన్న చోట కాకుండా మరోచోట వ్యాపారం నిర్వహించుకుంటున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకున్నారు. వృద్ధులను ఆప్యాయ ంగా పలకరిస్తూ ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న హర్షవర్ధన్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



వేడుకలకు హాజరైన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

పట్టణంలోని గొల్లపాలెంలో వెలసిన శ్రీకృష్ణ మందిరంలో గురువారం జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు హర్షవర్ధన్‌రెడ్డికి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు. అదేవిధంగా నిర్వాహకులు ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు.

## నేటి నుండి బాబా మహాకుంబాభిషేకాలు



ముస్తాబైన శ్రీషిరిడిసాయిబాబా ఆలయం, మూలవిరాట్టు

**తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

పట్టణంలోని శివాలయం రోడ్డులో వెలసిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో శ్రీషిరిడిసాయిబాబా ఆలయ మహాకుంబాభిషేక మహోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభంకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 8వతేదీ శుక్రవారం ఉదయం శ్రీగణపతిపూజ, శ్రీగోపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యశుద్ధి, నవగ్రహ, మహాగణపతి, శ్రీమహాలక్ష్మీ, సుదర్శన హోమాలు, సాయంత్రం యాగశాల ప్రవేశము, కలశస్థాపన, మంటప అలంకరణ, రుత్విකరణం, వాస్తుశాంతి హోమము, మృత్యుంగ్రమణం, అంకురార్పణము, రక్షాబంధనము, కళాకర్షణము, మొదటికాల యాగపూజ, 108 మంది సువాసినులచే శ్రీలలితా సహస్రనామ కుంకుమార్చన, విశేష హోమము, పూర్ణాహుతి, వేదస్వస్తి, మహామంగళహారతి, ప్రసాద వినియోగం, 9న విశేష సంధి, రెండవకాల యాగపూజ, అష్టభందన సమర్పణము, విశేష ద్రవ్యహోమం, విష్ణుసహస్రనామ పారాయణము, సాయంత్రం మూడవ కాల యాగపూజ, పూర్ణాహుతి, తదితర పూజా నిర్వహించనున్నారు. 10న విమాన గోపుర కలశములకు మహాకుంబాభిషేకము, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం పల్లకి ఉత్సవాన్ని బాణసంచా నడుమ ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం శ్రీషిరిడిసాయిబాబా నగరోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రాఘవస్వామి, అర్చకులు మారుతిస్వామి, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



విద్యార్థులకు కంటి అద్దాలను అందచేసిన దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గురువారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. తాడిపత్రి డివిజన్ జిపిఎంఒ మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ పథకంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను అందచేశారు. నేత్ర ఆరోగ్య సంరక్షణ గురించి, 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానం ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**యల్లనూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



ఎస్ఐ రామకృష్ణ

మండలంలో వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసే వారు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు వినాయకచవితి మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. కావునా మండలంలో విగ్రహాలు ఏర్పాటు చేసే వారు పోలీసుస్టేషన్‌కు వచ్చి అనుమతి తీసుకోవాలన్నారు. లేకుంటే వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

## షిరిడిసాయినాథునికి పంచామృతాభిషేకాలు

**యల్లనూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం పురస్కరించుకుని ఉదయం బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు



ఉట్టి కొడుతున్న యువకులు, శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణలో చిన్నారులు

**యాడికి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

మండలంలోని యాడికి, కొట్టాలపల్లి, కూర్మాజిపేట, తదితర గ్రామాల్లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా యాడికి గంగమ్మ ఆలయం సమీపంలో యాదవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అంగరంగవైభవంగా జరుపుకున్నారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొట్టాలపల్లిలోని శ్రీకృష్ణుని ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాత్రి ప్రత్యేక బృందం చేత చెక్కభజన, గానకచేరి తదితర కార్య క్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఉట్టి కొట్టే పోటీలు చూపరులను ఆకట్టుకున్నాయి. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని రాయలచెరువులోని న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లోనిఎ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషదారణలో ఎంతగానో అలరించారు. ఈ కార యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, ఇన్‌చార్జ్ రజిత, ఉపాధ్యాయులు అనిత, షకీలా, గీత, అయేషా, ధరణి, సాయి, జాహ్నవి, రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం, ఒకే ఎన్నికతో మరింత అభివృద్ధి



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**పుట్లూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

ఒకే దేశం, ఒకే ఎన్నిక జరిగినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని బిజెపి మండల అధ్యక్షులు కుందూ శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ భారతదేశం అంచలంచెలుగా ఎదుగుతోందన్నారు. ఇప్పటికే ప్రపంచంలో అన్ని దేశాలకు భారతదేశం ఒక శక్తివంతమైన దేశమని తెలుసన్నారు. ఇంకా అభివృద్ధి చెందాలంటే ఒకే దేశం ఒకే ఎన్నిక జరిగినప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. కావునా అన్ని రాష్ట్రాలు ఒకే దేశం ఒకే ఎన్నికకు సహకరించాలన్నారు. ఇందుకు 7 ప్రతిపాదనలతో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జమ్లి ఎన్నికల వల్ల దేశంలోని అన్ని రాష్ట్రాలకు 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయని ప్రధానమంత్రి స్థిరంగా వుండి ఐదు సంవత్సరాలు పరిపాలించే అవకాశం వుంటుందన్నారు. ఈ విధంగా దేశంలో ఎన్నికలు జరిగితే దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లడానికి సాధ్యమవుతందన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర దేశంగా నిలిపేందుకు సాధ్యమవుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, వెంకటయ్య, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, మండల ప్రధాన కార్యదర్శి రామాంజయరెడ్డి, అంజి, గోపాల్, మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త చెన్నారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంధాలయం ఆకస్మిక తనిఖీ

**తనకల్లు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**



రికార్డులు పరిశీలిస్తున్న గ్రంథాయల కార్యదర్శి పి.రమా

మండల కేంద్రంలోని గ్రంధాలయంను గురువారం అనంతపురం జిల్లా గ్రంధాలయ కార్యదర్శి పి.రమా ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా గ్రంధాలయంలోని పలు రికార్డులను పరిశీలించి ఆమె మాట్లాడుతూ గ్రంధాలయం క్రమశిక్షణతో నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో ప్రతి ఒక్క గ్రంధాలయం ఈ గ్రంధాలయంలాగా ఉండాలని తనకల్లు మండల శాఖ గ్రంధాలయ అధికారి మస్తాన్‌వాలికి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి ఎస్. మస్తాన్‌వలి, గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

### సరస్వతి విద్యామందిరంలో

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఉట్టి కొడుతున్న కరస్పాండెంట్, విద్యార్థులు



**తనకల్లు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌లోని శ్రీసరస్వతి విద్యా మందిరం నందు గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరేష్ మాట్లాడుతూ పిల్లలతో కృష్ణుడి వేషాలు, గోపికలు వేషాధరణలతో కోలాటం, ఆటలు, పాటలతో చూపరలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మెన్ సిద్దారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటేలో బ్లూమూన్ విద్యార్థుల హవా

**కదిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో విద్యా సంస్థల అధినేత ఎం.శివశంకర్

జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్స్ పోటీలలో కటా, కుమ్మిత విభాగాలలో మున్సిపాలిటీ పరిధిలో బ్లూమూన్ విద్యా సంస్థలు సత్తా చాటారు. కాటా విభాగంలో చందన శ్రీ గోల్డ్ మెడల్, శరణి సిల్వర్ మెడల్, స్వాతిక్ బ్రంజ్ మెడల్ సాధించారు. కుమిత్ విభాగంలో రాహుల్ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఉమెన్స్ ఓపెన్ ఫైట్ గ్రాండ్ ఛాంపియన్ రాష్ట్ర సెకండ్ ప్లేస్ బ్లూమూన్ జూ.కాలేజీకి చెందిన విద్యార్థిని సిరి కైవసం చేసుకుంది. మరిన్ని విజయాలు సాధించినట్లు కరాటే మాస్టరు షేక్షావలి తెలిపారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గురువారం ఇన్స్‌ట్యూట్‌లో విద్యా సంస్థల అధినేత ఎం.శివశంకర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తెలిపారు. జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు రాణించడం హర్షించ దగ్గ విషమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ మాధవరెడ్డి, పిఇటి రామాంజులు రెడ్డి, జూ.కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలి

**కదిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి చట్ట బద్ధత కల్పించాలని ఎంఈఎఫ్ నాయకులు గురువారం బిజేపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేంద్రనాథ్, శ్రీనివాసులు, ఆదినారాయణ, యల్లమరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

## హడావుడి లేకుండా..

**మహిళలు ఉదయం పూట త్వరత్వరగా పనులు ముగించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. పొయ్యి దగ్గర వేడి ఉన్న పాత్రను పట్టుకొని చేయి కాల్చుకుంటారు. నిండుగా ఉన్న సాంబారు గిన్నెను జారవిడుస్తారు. ఇలా హడా వుడిగా పనులు చేస్తే ఏదీ సవ్యంగా పూర్తికాదని, ప్రణాళికగా పూర్తిచేస్తేనే మంచిదంటున్నారు నిపుణులు.**

వంటపని, పిల్లలను స్కూల్‌కు పంపడం, ఆఫీసుకెళ్లడం వంటివన్నీ కంగారును పట్టిస్తాయి. సకాలంలో పనులు పూర్తవుతాయా లేదా అనే అనుమానం మరింత వేగంగా పరుగుపెట్టేలా చేస్తాయి. ఇదంతా మెదడుపై చెడు ప్రభావాన్ని పడేలా చేస్తుంది. మరుసటి రోజు చేయాల్సిన వంటకాల కోసం కూరగాయలు, ఆకుకూరలను వీలైతే రాత్రే కోసి ఫ్రిజ్‌లో ఉంచుకోవాలి. ఉదయం పిల్లలకు కావాల్సిన యూనిఫాం, లంచ్ బాక్సులు వంటివన్నీ ఒకచోట ఉంచితే కావాల్సినప్పుడు ఎదురుగా కనిపిస్తాయి. ముఖ్యంగా వేకువ జామున నిద్రలేస్తే మనసు ఆహ్లాదగా ఉంటుంది. ప్రశాంతంగా పనులు పూర్తిచేసుకొనే అవకాశం ఉంటుంది.

**తీసిన చోటే..** ఇంట్లో వస్తువు తీసిన చోటే ఉంచే అలవాటును ప్రతి ఒక్కరికీ నేర్పాలి. పిల్లలకు బాల్యం నుంచి దీన్ని అలవాటు చేయాలి. టూత్‌బ్రష్, పేస్టు నుంచి తువ్వాలు, దువ్వెన, పౌడర్, పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్, సూది, దారం, టివి రిమోట్, బండి తాళాలు, ఇంటి లాక్‌కు వాటికంటూ ప్రత్యేకంగా స్థానాల్ని కేటాయించాలి. వాటిని అవసరార్థం తీసినా తిరిగి యథాస్థానాల్లో ఉంచడం పెద్దవాళ్లు ముందుగా పాటిస్తే క్రమేపీ పిల్లలూ పేర్చుకుంటారు. అత్యవసరానికి వస్తువులను వెతకడంలో సమయం వృథా కాదు. హడావుడి లేకుండా అనుకున్నవన్నీ పూర్తిచేయొచ్చు.

**వంటకు..** కూరల్లో వేసే మసాలాలు, వేపుల్లలో వేసే పొడర్లను నెలకొకసారి తయారు చేసుకొని పొడి సీసాలో భద్రపరుచుకోవచ్చు. వెల్లుల్లి పాయలను విడదీసి గాజు సీసాలో నింపి ఫ్రిజ్ డోర్‌లో ఉంచొచ్చు. అరకేసజీ చింతపండునుశుభ్రపరిచి నీటిని కలిపి చిక్కగా ఉడికించి చల్లార్చి భద్రపరిస్తే నెలకుసరిపోతుంది. ❑

## గొంతునొప్పి సమస్యకు..

**గొంతు వాపు**, నొప్పికి కొన్ని ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వర్షాకాలం కారణంగా గొంతులో జలుబు, ఫ్లూ, నొప్పి, వాపు సాధారణం. వీటి నుండి బయట పడటం కోసం హోం రెమెడీ. తేనె, అల్లం మిశ్రమం క్రిమి, అంటు వైరస్‌తో పోరాడటం, గొంతువాపును తగ్గించడంలో అల్లం మంచి ఫలితాన్నిస్తుంది. రోగనిరోధక లక్షణాలు ఉన్న తేనె, కుంకుమ పువ్వు కఫం, గొంతులోని చికాకును కలిగించే అంశాలను తొలగిస్తుంది. తేనె పసుపుని కలిపి, దానికి తురిమిన అల్లాన్ని జోడించి, అందులో రెండు మూడు చుక్కల ఆలివ్ నూనె వేయాలి. దీనిలో ఒక పలుచని వస్త్రాని తడిపి ఛాతీపై పట్టిలా వేసుకోవాలి. రాత్రి పడుకునే ముందు ఇలా వేసుకుంటే చర్మాన్ని రక్షిస్తుంది. గొంతువాపుకు వేడి నీటితో పుక్కిలించడం చేస్తే కూడా మంచిది. వేడి నీటిలో ఉప్పు వేసుకుని పుక్కిలించాలంటారు. ఇలా చేయడం వల్ల గొంతువాపును, గొంతులోని చికాకును తగ్గిస్తుంది. ఇది హై డ్రేటెడ్‌గా ఉండటానికి మంచి మార్గం. అందువల్ల జలుబు, దగ్గు, ఇతర ఇన్ఫెక్షన్ల సమస్యను నివారిస్తుంది. ఉప్పు కలిపిన నీటితో గార్గిలింగ్ చేస్తే గొంతునొప్పి తగ్గుతుంది. అయితే ఆ నీటిని మింగకూడదు. ములాటిని చాలా ఆయుర్వేద చికిత్సల్లో ఉపయోగి స్తారు. ఇన్ఫెక్షన్లు తగ్గించడానికి దీన్ని టీతో పాటు తీసుకోవచ్చు. ఇది వ్యాధి కలిగించే వ్యాధికారక క్రిములను నశించచేయడమే కాకుండా వాపును కూడా తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్ రోగనిరోధక శక్తిని దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. ఆపిల్ సెడార్ వెనిగర్ ఆల్కలీన్ లక్షణాలతో రోగనిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. జలుబు, దగ్గు నుండి ఉపశమనానికి ఉపయోగించే సాంప్రదాయ ఆక్సిమెల్స్‌లో దీనిని ఉపయోగిస్తారు. దానిలోని బ్యాక్టీరియా, తాపజనక బ్యాక్టీరియా, ఆమ్ల లక్షణాలను తొలగించడం ద్వారా గొంతు వాపును తొలగిస్తుంది. ❑

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



స్వామివారి పల్లకిని లాగుతున్న యాదవ సంఘం ఆశ్రమ పెద్దలు

**కదిరి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

పట్టణంలోని కోనేరు వద్దగల బావనాసిని ఆశ్రమం శ్రీకృష్ణ మందిరంలో గురువారం యాదవ సంఘం, శ్రీ బావనాసిన ఆశ్రమ పెద్దల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీ కృష్ణ పరమాత్మునికి పూజలు, అభిషేకాలు, భగవద్గీత పారాయణం, భజనలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారిని పల్లకిలో మందిరం నుంచి గొల్లమ్మ మండపం, హిందూపురం క్రాస్, తిరుమాడ వీధులలో ప్రజలకు దర్శనమిస్తూ శివాలయం వద్దకు చేరుకుని అనంతరం భావననాస్థిని ఆశ్రమానికి శ్రీకృష్ణ మందిరాన్ని చేరుకున్నారు. అంతకు ముందు యాదవ సంఘం నాయకులు సూర్యనారాయణ యాదవ్, అసోషియేట్ ప్రెసిడెంట్ భూలోకం శ్రీరాములు యాదవ్, దిన్నిపాటి కృష్ణప్ప యాదవ్, ఆశ్రమ పెద్దలు పోలేపల్లి శ్రీనివాసులు, వెంకటరమణ, శివస్వామిలు స్వామివారి పల్లకి లాగి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జల్లా ఆంజినేయులు యాదవ్, శ్రీనివాసులు యాదవ్, శేషు యాదవ్, కటారిరెడ్డి యాదవ్, బాలకృష్ణ యాదవ్, శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్‌చే లాటరీ ప్రభుత్వ పాలన

- మాజీ మంత్రి, రాష్ట్ర బీజేపీ నాయకుడు బి.శ్రీరాములు ఆరోపణ



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి బి.శ్రీరాములు. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు మురహరగౌడలు ఉన్నారు.

**బళ్లారి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

కర్ణాటకలో కాంగ్రెస్‌చే లాటరీ ప్రభుత్వం నడుస్తున్నది. గ్యారెంటీ స్కీంల పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలన కూడా లాటరీ మాదిరిగా నడుపుతూ ప్రజలతో చెలగాటమాడుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి బి.శ్రీరాములు ఆరోపించారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో బుధవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలందరూ గ్యారంటీ స్కీంలు అనే లాటరీ ద్వారానే గెలిచారని, మంత్రులు కూడా అంతేనని, గ్యారంటీ స్కీంలతో అధికారంలోకి వచ్చిన వారికి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్య తీవ్రంగా పీడిస్తున్నది, ముమ్మందు చీకటిలో ప్రజలు బతకాల్సిన పరిస్థితి నెలకొంటున్నది. రాష్ట్రానికి నిత్యం 18 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం, అయితే ఉత్పాదన పడిపోయింది. రాయచూరు థర్మల్ విద్యుత్ ప్లాంట్, బీజాపుర విద్యుత్ ప్లాంట్‌లు స్తంభించాయి. ఇప్పటికే నగర, పట్టణ ప్రాంతాల్లో పవర్ కట్ అనధీకృతంగా విధిస్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల పరిస్థితి చెప్పలేనివిధంగా ఉన్నదని, గ్రామీణప్రాంతాల ప్రజలకు ఉచిత కరెంట్ భాగ్యం కల్పించారు. కానీ అది అనుభవించేందుకు కరెంట్ సరఫరాలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కరవుఛాయలు అలుముకున్నాయి. పశుపక్షాదులకు నీరు లేదు, వేసుకున్న పంటలు ఎండిపోయాయి, ఇప్పటికే రాష్ట్రంలో 42 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ మంత్రి (ఏపీఎంసీ) రైతులు పరిహారం కోసం ఆత్మహత్య చేసుకుంటున్నారని చెప్పడం చూస్తే ఆయనకు మతి భ్రమించినట్లు అనిపిస్తున్నదని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి చలువరాయస్వామి రాష్ట్రంలోని 136 తాలూకాలు కరవుపీడిత తాలూకాలుగా గుర్తించి ప్రకటిస్తున్నట్లు చెప్పడంతో రైతులు మంత్రి చెప్పిన దానిని నమ్మి పరిహార కార్యం, సమీక్ష జరుగుతుందని రైతులు నమ్మారు. అయితే కేంద్ర ప్రభుత్వపు నియమాల నెపం చూపి కరవుపీడిత ప్రాంతాల ప్రకటన వాయిదా వేయడం సరికాదన్నారు. తక్షణం కరవు తాలూకాల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కిసాన్ సమ్మాన్ యోజన కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులు రద్దు చేసింది. రైతు సంఘాలు ఈ నేపథ్యంలో పోరాటం చేయాలని తెలిపిన ఆయన, త్వరలోనే తాను దీనిపై పోరాటానికి దిగనున్నట్లు చెప్పారు. శుక్రవారంనాడు రాష్ట్రవ్యాప్తంగా యువమోర్చా నుంచి ప్రభుత్వ వ్యతిరేక ప్రతిఘటన జరుపుతున్నట్లు తెలిపిన శ్రీరాములు, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి పొందిన బొగ్గు బకాయిలు చెల్లించనందున బొగ్గు సరఫరా సక్రమంగా జరగకా, విద్యుత్ ఉత్పాదనలో సమస్య తలెత్తుతున్నదని, అందుకే రాష్ట్రంలో విద్యుత్ సమస్య తలెత్తిందని చెప్పారు. ఈ సందర్భంలో ఎమ్మెల్సీ వై.ఎం.సతీష్, మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు గోనాళ్ మురహరగౌడ, పార్టీ సీనియర్ నాయకులు డా.ఎస్.జె.వి.మహిపాల్, రాష్ట్ర రైతుమోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్.గురులింగన్నగౌడ, మదిరె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు కక్షపూరిత చర్యే

- టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు

**అమడగూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



భీమవరం ఘటనపై యువగళం వాలంటీర్లను దోషులుగా చూపుతూ అన్యాయంగా అక్రమంగా కక్షపూరితంగా అక్రమ కేసుల్లో ఇరికించడం సమంజసంకాదని టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులునాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఉద్దేశ్యపూర్వకంగా 50 మంది వాలంటీర్లను రిమాండ్ విధించడం చాలా బాధాకరమన్నారు. వైసిపి కనుసన్నుల్లో పోలీసులు అత్యుత్సాం ప్రదర్శించడం సమంజసంకాదన్నారు. వెంటనే వాలంటీర్లపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వర్షాలకు కూలిన ఇంటి పైకప్పు

ఇంటి పైకప్పు కూలిన దృశ్యం



**పుట్లూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

మండలంలోని చింతకుంట గ్రామంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పి.మల్లికార్జునరెడ్డి అనే వ్యక్తికి చెందిన ఇంటి పైకప్పు కూలింది. దీంతో లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందించి పక్కా గృహం మంజూరు చేయాలని కోరుతున్నాడు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడి మూలవిరాట్ , మాట్లాడుతున్న ఆలయ కమిటీ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి

**నల్లచెరువు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక గీతామందిరం నందు గురువారం ఆలయ అధ్యక్షులు దాదెం శివారెడ్డి, దాదం శ్యామలమ్మల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయం ఆలయ అర్చకులు సుబ్రమణ్యం స్వామి, సురేష్ శర్మలు వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పుష్పాలతో అలంకరించి శ్రీకృష్ణ అష్టోత్తరాల నామ స్వరాలు, శ్రీకృష్ణలీల గీతాలు, స్వామివారికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ శ్రీకృష్టామి వేడుకలను కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ సతీమణి యశోదమ్మ స్వామివారి దర్శనానికి హాజరయ్యారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటుచేయడం జరిగింది. అనంతరం స్వామివారి ఉపన్యాసం నిర్వహించి శ్రీకృష్ణ భగవానుడి జీవిత చరిత్ర, స్వామివారి సాంస్కృకతిక కార్యక్రమాలు, చెక్క భజనలు, కోలాటాలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న చిన్నపిల్లలకు చిలిపికృష్ణుడి వేషాధరణ, గోపికమ్మల వేషాధరణ వేయించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ వేడుకలకు ఆలయ చైర్మెన్ దేవరింటి భాస్కర్ రెడ్డి, నాగూరి రాచంద్రారెడ్డి, పందలకుంట ఆదినారాయణ, బోడోల్లపల్లి నరసింహారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, నరసారెడ్డి, బూచుపల్లి నరసింహారెడ్డి, దేవలం వేణు, మనీ, వేణుగోపాల్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

